## క్లుప్తంగా

### 17న అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు

**కోడేరు:** సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 17న అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సురేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి బహుమతి రూ.80వేలు, ద్వితీయ బహుమతి రూ.60వేలు, తృతీయ బహుమతి రూ.50వేలు, 4వ బహుమతి రూ.40వేలు, 5వ బహుమతి రూ.30వేలు, 6వ బహుమతి రూ.20వేలు, 7వ బహుమతి రూ.15వేలు, 8వ బహుమతి రూ.10వేలు ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు సెల్‌: 944097266, 9550655324 నంబర్లను సంప్రదించాలని కోరారు.

### కార్యవర్గం ఎంపిక



**నాగర్‌కర్నూల్‌రూరల్‌:** జిల్లా ప్రైవేట్‌ జూనియర్‌ కళాశాల మేనేజ్‌మెంట్‌ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా బి సాంబయ్య, కార్యదర్శిగా నిరంజన్‌, కోశాధికారిగా ప్రభాకర్‌రెడ్డి, ఈసీ మెంబర్‌గా శ్రీనివాస్‌గౌడ్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జూనియర్‌ కళాశాలల నోడల్‌ ఆఫీసర్‌ను కలిసి నూతన కార్యవర్గ సభ్యులు సన్మానించారు.

### డీఎస్పీకి సన్మానం



**కల్వకుర్తిరూరల్‌:** పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో డీఎస్పీ పార్థసారథి గౌడ్‌ను గురువారం శాలువాతో సత్కరించారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు దామోదర్‌గౌడ్‌,నరేష్‌ గౌడ్‌, సురేష్‌గౌడ్‌, పాండు గౌడ్‌, జంగయ్య గౌడ్‌, శ్రీకాంత్‌ గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

### క్యాలెండర్‌ ఆవిష్కరణ



**లింగాల:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం టీఎస్‌ యూటీఎఫ్‌–2024 క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్‌ హెచ్‌ఎం అరవింద్‌, యూటీఎఫ్‌ జిల్లా నాయకులు చందునాయక్‌, శ్రీను, మండల శాఖ అధ్యక్షుడు బాలుఅజయ్‌, ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌, చంప్లీబాయి తదితరులు పాల్గొన్నారు.


### ఈకేవైసీకి తప్పని తిప్పలు

**తాడూరు:** మండల కేంద్రంలోని ఇండియన్‌ గ్యాస్‌ ఏజెన్సీ వద్ద ప్రతి నిత్యం మహిళలు ఈకేవైసీ కోసం అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. గంటల కొద్ది కార్యాలయం వద్ద వేచి ఉంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.500లకే సిలిండర్‌ ఇవ్వనుండడంతో మండలంలోని పలు గ్రామాల నుంచి మహిళలు బారులు తీరుతున్నారు. మూడు నెలల వరకు ఇంకా సమయం ఉందని ఏజెన్సీ నిర్వాహకులు అవగాహన కల్పించినప్పటికి ఎవరు పట్టించుకోవడం లేదు. దీంతో ఏజెన్సీ నిర్వాహకుడు తిరుపతయ్య గ్రామాలకు వెళ్లి వినియోగదారుల ఈకేవైసీ చేస్తున్నారు.

### మేకపోతుల చోరీ: కేసు నమోదు

**చారకొండ:** మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన ముత్యాలుకు సంబంధించిన మూడు మేకపోతులను ఇంటి ఎదుట మేకలదొడ్డిలో కట్టి ఉంచాడు. గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు మేకపోతులను ఎత్తుకెళ్లారు. ఉదయం కాపరి లేచి చూసే సరికి మేకపోతులు కనిపించకపోవడంతో అపహరణకు గురైనట్లు భావించి పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వీటి విలువ రూ.50 వేల వరకు ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రవిగౌడ్‌ తెలిపారు.

### మహిబూబ్‌ సుభానీ గంధోత్సవం



**పెద్దకొత్తపల్లి:** మండల కేంద్రంలోని మహిబూబ్‌ సుభానీ గంధోత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దర్గా నుంచి మసీదు వరకు ఊరేగింపుగా వెళ్లారు. మసీదు వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ శశికళ శివశంకర్‌, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహా, కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు తగిలి కృష్ణయ్య, మసీదు కమిటీ అధ్యక్షులు ఖలిమియా, బాలపీరు, మైనద్దీన్‌, రఫీ, ఉస్సేన్‌, ఖాజా, నజీర్‌, ఖయ్యూం పాల్గొన్నారు.

# మున్సిపల్‌ ఆదాయానికి గండి



అచ్చంపేటలోని వ్యాపార సముదాయం

**అచ్చంపేట రూరల్‌:** పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది. దీంతో మున్సిపాలిటీలో దుకాణాలు నలువైపులా వెలిశాయి. అచ్చంపేటకు వ్యాపార వాణిజ్య కేంద్రంగా పేరుగాంచింది. వ్యాపారానికి సంబంధించిన లైసెన్సులు కొందరికే ఉన్నాయి. ప్రతి సంవత్సరం దుకాణాలు పెరుగుతున్నా మున్సిపల్‌ ఆదాయం మాత్రం పెరగడం లేదు. మున్సిపల్‌ పరిధిలో ట్రేడ్‌ లైసెన్సు ఫీజులను వ్యాపారస్తులు ఎగవేస్తున్నారు. ప్రతి ఏడాది రావాల్సిన ఆదాయం ఆగిపోతుంది. ఫలితంగా మున్సిపల్‌ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఉపయోగించుకునే నిధులు కోల్పోవాల్సి వస్తోంది.

**అన్ని రకాల దుకాణాలు**

మున్సిపాలిటీల పరిధిలో కిరాణాషాపులు, వస్త్రాల దుకాణాలు, సిమెంట్‌, ఐరన్‌, హోటళ్లు, బేకరీలు, టీ అండ్‌ కాఫీ సెంటర్లు, ఫాస్టుఫుడ్‌ సెంటర్లు, ఐస్‌క్రీం సెంటర్లు, కంప్యూటర్‌, సెల్‌ఫోన్‌, హేర్‌కటింగ్‌, చెప్పుల దుకాణం, మెడికల్‌, జనరల్‌ స్టోర్స్‌, రైస్‌మిల్లులు, సినిమా థియేటర్లు, ఆస్పత్రులు ఇలా ఎన్నో షాపులు ఉన్నాయి. ప్రతి ఏడాది భవనాల నిర్మాణ స్థాయిని బట్టి ఫీజులు మున్సిపాలిటీకి చెల్లించాల్సి ఉంటుంది. గత పాలకుల అండదండలు దకాణదారులకు ఉండటంతో మున్సిపాలిటీకి ఆదాయం రాబట్టడంతో అధికారులు విఫలం అయ్యారని పలువురు ఆరోపించారు.

**బకాయి ఇలా..**

పట్టణంలో సుమారు 1200 దుకాణాలకు పైగా ఉంటాయి. కాగా అధికారుల రికార్డుల్లో మాత్రం 337 మాత్రమే ఉన్నాయి. 2022 ఏప్రిల్‌ నుంచి 2023 మార్చి వరకు 342 మంది ట్రేడ్‌ లైసెన్సుల కోసం దరఖాస్తులు చేసుకోగా అందులో 5 మంది దుకాణాదారుల అనుమతి నిరాకరించారు. 337 దుకాణాల నుంచి ప్రభుత్వానికి రూ.3.71 లక్షలు మాత్రమే చెల్లించారు. ఇంకా మూడు రెట్లకు పైగా దుకాణాలు ఉన్నా ట్రేడ్‌ లైసెన్సులు తీసుకోలేదు. దీంతో మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతోంది.

**రుసుము వివరాలు**

మున్సిపాలిటీ పరిధిలో ఏ వ్యాపారం చేయాలన్నా డీఅండ్‌ఓ(డెంజరస్‌ అండ్‌ ఆఫెన్స్‌) ట్రేడర్‌ లైసెన్సు తప్పనిసరి. టీ కొట్టు నుంచి రైస్‌మిల్లు వరకు లైసెన్సు తీసుకుని ప్రతి సంవత్సరం ఫీజు చెల్లించాలి. జీఓ ఆర్‌టీ నెంబర్‌ 147, (22–09–2021) ప్రకారం మెయిన్‌ రోడ్డులో స్కైర్‌ ఫీట్‌కు రూ.5, సెకండ్‌ లైన్‌లో రూ.4లు, సింగిల్‌ లైన్‌లో రూ. 3, కార్పొరేట్‌ స్థాయిలో రూ. 6, ఇండస్ట్రీయల్‌లో రూ.7ల వరకు వసూలు చేస్తారు. జిల్లాలో ఏ మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలు అమలు కావడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రతి ఏడాది మున్సిపాలిటీలకు రూ. లక్షల్లో ట్రేడ్‌ లైసెన్సు ఫీజు అందడం లేదు.

**చర్యలు తీసుకుంటాం...**



మున్సిపాలిటీ పరిధిలో ట్రేడ్‌ లైసెన్సుల కోసం రెన్యూవల్‌ చేసుకోని దుకాణాదారులపై చర్యలు తీసుకుంటాం. బకాయిలు ఉన్న దుకాణ సముదాయాల వద్ద స్పెషల్‌ డ్రైవ్‌ ఏర్పాటు చేసి ఫీజులు వసూలు చేస్తాం. వ్యాపారం చేసే ప్రతి ఒక్కరూ ట్రేడ్‌ లైసెన్సులు తీసుకోవాలి. వ్యాపారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం.

– శ్రీహరిరాజు, మున్సిపల్‌ కమిషనర్‌, అచ్చంపేట

## ప్రమాదకరంగా విద్యుత్‌ తీగలు

**కోడేరు:** మండల కేంద్రంతో పాటు నాగులపల్లితండా, నాగుపల్లి, ముత్తిరెడ్డిపల్లి, తుర్కదిన్నె, తదితర గ్రామాల్లో 11కేవీ విద్యుత్‌ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇళ్లపైకి వెళ్లలంటేనే వెనకడుగు వేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ప్రమాదాలు జరిగినా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపించారు.



వేలాడుతున్న విద్యుత్‌ తీగలు

ఇప్పటికైనా విద్యుత్‌ తీగలను సరిచేయాలని పలువురు కోరుతున్నారు.

### ఆర్టీసీ ఉద్యోగుల వనభోజనాలు

**అచ్చంపేట రూరల్‌:** ఆర్టీసీ డిపో ఆవరణలో ఉద్యోగులు గురువారం వనభోజనాలు చేశారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం మురళిదుర్గాప్రసాద్‌, పీటీకుమార్‌, పీఎస్‌ దేవి, జేఆర్‌ రెడ్డి, ఏజేరెడ్డి, టీఆర్‌సీ రెడ్డి, ఇందిర, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

**లింగాల:** మండలంలోని అప్పాయపల్లికి చెందిన నారాయణ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ మాకం పార్వతమ్మ, మండల యువజన కాంగ్రెస్‌ అధ్యక్షుడు శ్రీనివాస్‌రాథోడ్‌, మాజీ సర్పంచి రవీందర్‌నాయక్‌ పరామర్శించారు.

### మున్సిపల్‌ చైర్మన్‌కు వినతి

**అచ్చంపేట రూరల్‌:** పట్టణంలోని తొమ్మిదో వార్డులో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని వార్డు ప్రజలు గురువారం మున్సిపల్‌ చైర్మన్‌ నర్సింహగౌడ్‌ను కోరారు. కొన్ని రోజులుగా మిషన్‌ భగీరథకు సంబంధించిన పైపుల నుంచి సరిపడా నీరు సరఫరా కావడం లేదని వివరించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. పాత పైపులైను ద్వారా నీటిని సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు.

### పొంచి ఉన్న ప్రమాదం



**తాడూరు:** మండలంలోని ఆకునెల్లికుదురు, మేడిపూర్‌కు వెళ్లే ప్రధాన ఆర్‌అండ్‌బీ రోడ్డుకు అనుసరించుకుని రామన్‌పాడ్‌ పైప్‌లైన్‌ గేట్‌వాల్వ్‌ ఏర్పాటుచేశారు. దీంతో రోడ్డు పక్కనే గేట్‌వాల్వ్‌ ఉండటంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. అసలే సింగిల్‌ రోడ్డు కావడం, రోడ్డుకు దగ్గరగా గేట్‌వాల్వ్‌ ఉండటంతో వాహనదారులు కొంచెం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి రక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## సావిత్రిబాయిపూలే సేవలు ఆదర్శం



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ

**ఉప్పునుంతల:** తొలి మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి సేవలు ఆదర్శమని ఎంఈఓ రామారావు అన్నారు. గురువారం మండలంలోని వెల్టూరు పాఠశాల కాంప్లెక్స్‌ సమావేశంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎంఈఓ రామారావు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే బాలికల విద్యాభివృద్ధి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌ఎల్‌ఎన్‌ నోడల్‌ అధికారి చంద్రశేఖర్‌, కాంప్లెక్స్‌ హెచ్‌ఎం రవిశేఖర్‌, కార్యదర్శి రామస్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం



కల్వకుర్తి జిల్లెల్లలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్‌ ఇబ్రహీం



ఉప్పునుంతల కొరటికల్‌లో..



తాడూరు మండలం పాలుమూరులో

**కల్వకుర్తిరూరల్‌:** ఆరు గ్యారంటీ పథకాల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం గురువారం కొనసాగింది. మండలంలోని జీడిపల్లిలో 406, జిల్లెల్లలో 404, సుద్దకల్‌లో 461, తుర్కలపల్లిలో 466 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. జిల్లెల్ల సర్పంచ్‌ జంగయ్య, రవిగౌడ్‌, బాల్‌జంగయ్య, శ్రీకాంత్‌రెడ్డి, రవిగౌడ్‌ తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

**మన్ననూర్‌:** అమ్రాబాద్‌ మండలం ప్రశాంతి నగర్‌ (మన్ననూర్‌)లో ప్రజాపాలన గ్రామసభను అమ్రాబాద్‌ తాహసీల్దార్‌ శ్రీనాథ్‌ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎంపీటీసీలు బాలమ్మ, శ్రీనివాసులు, మాజీ వైస్‌ ఎంపీపీ సంబు శోభ, వార్డు సభ్యుడు పరమేష్‌, కార్యదర్శి సరిత, నాయకులు నర్సింహ్మా, బాబు, సుధాకర్‌, వెంకటయ్య, కృష్ణ, మాసమ్మ పాల్గొన్నారు.

**లింగాల:** మండలంలో శ్రీరంగాపూర్‌, చెన్నంపల్లి, బాకారం, జీల్గుపల్లి, శాయిన్‌పేట గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మొత్తం 1,887 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి కృష్ణ, ఎంపీడీఓ గీతాంజలి, తహసీల్దార్‌ ఉమ, ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**వెల్దండ:** మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజాపాలనలో మొత్తం 1640 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని చౌదర్‌పల్లిలో 335, రాఘయపల్లిలో 244, భర్కత్‌పల్లిలో 249, గాన్‌గట్టుతండాలో 350, ఎంజీ కాలనీ తండాలో 202, బండోనిపల్లిలో 267 దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. సర్పంచ్‌లు గాలమ్మ, అచ్చాలు, భీరయ్య, పత్యానాయక్‌, శంకర్‌నాయక్‌, అంజయ్య, ఎంపీటీసీ మోతీలాల్‌నాయక్‌, తహసీల్దార్‌ రవికుమార్‌, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ సునీత, డిప్యూటీ తహసీల్దార్‌ శ్రీనివాస్‌, అల్తాఫ్‌, బాల్‌లక్ష్మయ్య, ఆయాశాఖల అధికారులు ఉన్నారు.

**పెద్దకొత్తపల్లి:** మండలంలోని మారేడుమాన్‌దిన్నెలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ మేకల గౌరమ్మ పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీఓ కృష్ణయ్య, సర్పంచ్‌ సునీత కృష్ణమాచారి, ఎంపీటీసీ మంగమ్మ పాల్గొన్నారు.

**తాడూరు:** మండలంలోని పాలుమూరు, ఆకునెల్లికుదురు, అంతారం, నాగదేవుపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కొనసాగింది. దరఖాస్తు నమూనా, వివరాల నమోదు, వివిధ అంశాలపై ఎంపీడీఓ గంగమోహన్‌ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నాగయ్య, జయమ్మ, కృష్ణవేణి, ఏఓ సాయిరమేష్‌ కుమార్‌, తహసీల్దార్‌ ప్రమీళ, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**అమ్రాబాద్‌:** మండలంలోని కల్ములోనిపల్లి, తెలుగుపల్లి, ఒంగురోనిపల్లి గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కౌంటర్లు ఏర్పాటు చేసి ఆరు గ్యారంటీల దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్‌ శ్రీకాంత్‌, ఎంపీడీఓ రామ్మోహన్‌, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల:** మండలంలోని పెద్దాపూర్‌, కొరటికల్‌, తిప్పాపూర్‌ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు, ఎంపీఓ నారాయణ, ఎంపీటీసీ అనురాధ, సర్పంచుల శిరీష, రమేష్‌రెడ్డి, శాంతాబాయి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**తెలకపల్లి:** మండలంలోని గౌరారం, జమిస్తాపూర్‌, గోలగుండం గ్రామాల్లో వివిధ పథకాలను ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. జమిస్తాపూర్‌లో 156, గౌరారంలో 550, గోలగుండంలో 245, దాసుపల్లిలో 249 మొత్తం 1200 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ భాస్కర్‌ తెలిపారు. నూతన రేషన్‌కార్డుల కోసం మొత్తం 320 దరఖాస్తులు అదనంగా వచ్చాయని పేర్కొన్నారు. ఎంపీఓ వెంకటయ్య, ఏఓ సందీప్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చారకొండ:** మండలంలోని కమాల్‌పూర్‌ తండా, గైరాన్‌ తండాలో ప్రజాపాలనలో భాగంగా తహసీల్దార్‌ ప్రమీల, ఎంపీడీఓ వెంకటేష్‌లు దరఖాస్తులు స్వీకరించారు. సర్పంచ్‌లు సుజాత, అలివేలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

**కొల్లాపూర్‌ రూరల్‌:** మండలంలోని అంకిరావుపల్లి, మాచినేనిపల్లిలో ప్రజాపాలనను ఎంపీపీ బోజ్యనాయక్‌, జెడ్పీటీసీ భాగ్యమ్మ ప్రారంభించారు. ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నమ్మ, తదితర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి మారేడుమాన్‌దిన్నెలో..



వెల్దండ మండలం చౌదర్‌పల్లిలో..

## ఘనంగా బ్రెయిలీ జయంతి



నాగర్‌కర్నూల్‌లో నివాళులర్పిస్తున్న ఎస్‌పీఆర్‌డీ సంఘం నాయకులు



కొల్లాపూర్‌లో అంధులను సన్మానిస్తున్న రంగినేని జగదీశ్వరుడు

**నాగర్‌కర్నూల్‌రూరల్‌:** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌ చౌరస్తాలో గురువారం లూయిస్‌ బ్రెయిలీ జయంతిని ఎస్‌పీఆర్‌డీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పుల్జాల బాలీశ్వర్‌ లూయిస్‌ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రెయిలీ లిపితో ఎంతో మంది అంధులు విద్యలో రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బి వెంకటయ్య, సీహెచ్‌ లింగంగౌడ్‌, స్వామి, ఆంజనేయులు, లక్ష్మణ్‌, అంజి, శివ పాల్గొన్నారు.

**కొల్లాపూర్‌ రూరల్‌:** పట్టణంలోని శ్రీవాణి విద్యానికేతన్‌లో అంధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులను సన్మానించారు. అనంతరం రంగినేని జగదీశ్వరుడు మాట్లాడుతూ సమాజంలో ఉన్న అంధులను, దివ్యాంగులను గౌరవించాలని తెలిపారు. న్యాయవాది మధుసుదన్‌, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిల్లులు వెంటనే చెల్లించాలి



బీఎంసీయూ అధికారితో చెర్కూర్‌ పాడిరైతులు

**వెల్దండ:** మండలంలోని చెర్కూర్‌ విజయ డెయిరీ నిర్వాహకులు వెంటనే రైతులకు పాలబిల్లులు చెల్లించాలని పలువురు రైతులు డిమాండ్‌ చేశారు. గురువారం రైతులు మండల కేంద్రంలోని బీఎంసీయూలో రైతులు విజయ డెయిరీ ప్రతినిధులు విన్నవించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రతి నెలకు రెండు సార్లు ఇచ్చే బిల్లులను నెల రోజులుగా బిల్లులు నిలిపివేసినట్లు వివరించారు. స్థానిక పాలకేంద్ర అధ్యక్షుడు రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. పాడి రైతులకు ప్రతి నెల బిల్లులు సక్రమంగా అందించాలని కోరారు. అదేవిధంగా పాలకు గిట్టుబాటు చెల్లించడం లేదని రైతులు ఆరోపించారు. అనంతరం బీఎంసీయూ అధికారులు మాట్లాడుతూ ఉన్నత అధికారులతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే అదే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రతి నెల రైతులతో పాలకేంద్ర కమిటీ సమావేశాలను నిర్వహించి బిల్లుల వివరాలను తెలిపే విధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో కృష్ణ, నర్సింహ్మా, పాడి రైతులు తదితరులు ఉన్నారు.

## ఫిజియోథెరపీపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డాక్టర్‌ రమేష్‌

**తెలకపల్లి:** మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో గురువారం ఐకేపీ సిబ్బందికి ఫిజియోథెరపీపై అవగాహన కల్పించారు. హైదరాబాద్‌కు చెందిన నిజాం ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఫిజియోథెరపీ డాక్టర్లు బీటీపీ రమేష్‌, మహేష్‌, మహిళలకు ఫిజియోథెరపీ కలిగే ప్రయోజనాలు వివరించారు. నడుమునొప్పి, మెడ, మోకాలు నొప్పి, పిక్క నొప్పులను హిట్టింగ్‌ ప్యాడ్‌ ద్వార తగ్గించుకోవచ్చన్నారు. ఈ వైద్యం ద్వారా త్వరగా ఉపశమనం పొందుతారన్నారు. అదే విధంగా ఏపీఎం నిరంజన్‌ మాట్లాడుతూ గ్రామాల్లో మహిళ సంఘాలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా గ్రామ సంఘం అధ్యక్షురాలు, అసిస్టెంట్లు, సీసీలు, 32 గ్రామ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, భాగ్యలక్ష్మి, అర్చన, అమృత, సీసీలు నర్సింహా, నిరంజన్‌, సుగుణయ్య, సుజాత, వీఓఏలు ఖాజాజీ, ఉమా, శ్వేత, భార్గవి, సుధా, రజిత, అరుంధతి, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య అక్షతల పంపిణీ



కల్వకుర్తిలో..



తెలకపల్లిలో..

**కల్వకుర్తిరూరల్‌:** పట్టణంలోని పలు కాలనీలలో అయోధ్య రాముడి అక్షతలను గురువారం ఇంటింటికి పంపిణీ చేశారు. విశ్వహిందూ పరిషత్‌ సభ్యులు పలు కాలనీలలో అక్షతలను అందజేశారు. భక్తి గీతాలను ఆలపిస్తూ ర్యాలీగా వెళ్లారు. మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**తెలకపల్లి:** మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్‌ ఆధ్వర్యంలో అయోధ్య రాముడి పూజిత అక్షతలను గురువారం ఇంటింటికి పంపిణీ చేశారు. అదేవిధంగా ముస్లిం కుటుంబాలకు అందజేశారు. ఉమాపతి ఆచార్యులు, నరేంద్రాచారి, శంకరయ్య, రామకృష్ణ, రవి, అమన్‌, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు ఉపాధి చూపాలి



నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

**నాగర్‌కర్నూల్‌రూరల్‌:** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని తెలంగాణ పబ్లిక్‌ అండ్‌ ప్రైవేట్‌ ట్రాన్స్‌ఫోర్ట్‌ వర్కర్స్‌ ఫెడరేషన్‌ జిల్లా కార్యదర్శి పొదిల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్‌ చౌరస్తాలో రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్‌ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ రవాణా రంగంపై 50 లక్షల మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని వారి సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉపాధి కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. కార్మికులకు రూ.10 లక్షల బీమా కల్పించాలని కోరారు. ఫైనాన్స్‌లు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. 2019 మోటార్‌ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలన్నారు. సంవత్సరానికి ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో యూనియన్‌లతో చర్చలు జరిపి సమస్యకు ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కురుమూర్తి, శివ, సైదులు, ఖాజ, దేవేందర్‌, శ్రీను, మహేందర్‌ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి కనీస సామర్థ్యాలు సాధించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్‌

**పాన్‌గల్‌:** ప్రతి విద్యార్థి కనీస సామర్థ్యాలు సాధించేలా విద్యార్థులచే వర్క్‌ షీట్లను ప్రాక్టీస్‌ చేయించాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్‌ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు మండల స్థాయి కాంప్లెక్స్‌ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమం నిర్వహణలో ఎఫ్‌ఎల్‌ఎన్‌ అమలు, పాటించాల్సిన, మరిచిపోకుండా ఉండాల్సిన అంశాలు, ప్రతి రోజు విద్యార్థుల హాజరు 80 శాతం ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. తెలుగు, ఇంగ్లిష్‌, గణితం సబ్జెక్టుల వారీగా ఆర్పీలచే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. సమావేశంలో కాంప్లెక్స్‌ ప్రధాన ఉపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీరాములు, ఆర్పీలు బండి శ్రీను, రాఘవేంద్ర, సురేందర్‌రెడ్డి, సీఆర్పీలు గోవింద్‌, భార్గవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చెంచులకు ప్రత్యేక ఆధార్‌ కేంద్రం ఏర్పాటు



ఆధార్‌ నమోదును పరిశీలిస్తున్న ఎంపీడీఓ

**మన్ననూర్‌:** కలెక్టర్‌, ఐటీడీఏ పీఓ ఉదయ్‌ కుమార్‌ ఆదేశాల మేరకు చెంచుల కోసం తాత్కాలిక ఆధార్‌ నమోదు కేంద్రాన్ని మన్ననూర్‌లో ఏర్పాటు చేశారు. గురువారం రెండోరోజు స్థానిక రైతువేదికలో నిర్వహించిన ప్రత్యేక ఆధార్‌ నమోదు కేంద్రాన్ని ఎంపీడీఓ రామ్మోహన్‌ పరిశీలించారు. ప్రతి ఒక్క ఆదివాసి చెంచుకు ఆధార్‌ కార్డు ఉండే విధంగా అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకయ్య, ఐటీడీఏ మేనేజర్‌ జాఫర్‌ ఉసేన్‌, చెంచు నాయకుడు శ్రీనివాసులు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.